# తెలంగాణ వీణ

నిజం నిగ్గు తేలుద్దాం..

https://epaper.telanganaveena.com/

DYNAMIC 5:00PM

శుక్రవారం / 15.03.2024


# కవిత నివాసంలో ఈడీ సోదాలు



తెలంగాణ వీణ , హైదరాబాద్

ఢిల్లీ లిక్కర్ స్కామ్ మో మరో కీలక సన్నివేశం చోటుచేసుకుంది. లిక్కర్ స్కామ్ లో విచారణలో భాగంలో హైదరాబాద్ బంజారాహిల్స్ లోని నివాసంలో ఈడీ అధికారులు సోదాలు నిర్వహిస్తున్నారు. ఢిల్లీ నుంచి వచ్చిన 10 మంది ఈడీ అధికారులు దాదాపు గంట సేపు నుంచి సోదాలు జరుపుతున్నారు. గత 10 ఏళ్ల నుంచి జరిపిన ఆర్థిక లావాదేవీలపై వివరాలు సేకరిస్తున్నారు. మరోవైపు కవితతో పాటు, ఆమె సహచరులు అందరి మొబైల్ ఫోన్లను అధికారులు తీసుకున్నారు. సోదాల నేపథ్యంలో కవిత ఇంటి వద్ద పెద్ ఎత్తున పోలీసులు మోహరించారు. మరో మూడు, నాలుగు గంటల పాటు సోదాలు జరిగే అవకాశం ఉంది. కవిత ఇంట్లోకి ఎవరినీ ఈడీ అధికారులు అనుమతించడం లేదు. కవిత ఇంట్లో ఈడీ అధికారుల సోదాల నేపథ్యంలో బీఆర్ఎస్ శ్రేణులు ఒక్కసారిగా షాక్ కు గురయ్యారు.

# సొంత గూటికి దానం ?

తెలంగాణ వీణ , హైదరాబాద్



లోక్ సభ ఎన్నికల వేళ తెలంగాణలో కీలక పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. ముఖ్యంగా.. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల సమీకరణాలు రోజు రోజుకు మారిపోతున్నాయి. ఏ నేత ఎన్నకల ఉంటాడన్నది ఎవరూ ఊహించలేకపోతున్నారు. అందులోనూ.. బీఆర్ఎస్ పార్టీలో ఉన్న నేతలు చాలా మంది నేతలు, మాజీలు ఇప్పటికే.. కారు దిగేశారు. అందులో సిట్టింగ్ ఎంపీలు కూడా ఉండటం గమనార్హం. ఇక ఇప్పుడు సిట్టింగ్ ఎమ్మెల్యేల వంతొచ్చినట్టు కనిపిస్తోంది. ఈ క్రమంలోనే.. ఖైరతాబాద్ ఎమ్మెల్యే, సీనియర్ నేత దానం నాగేందర్ కూడా కారు దిగి.. మళ్లీ సొంత గూటికి చేరేందుకు సిద్దమవుతున్నట్టుగా పరిస్థితులు కనిపిస్తున్నాయి.సీఎం రేవంత్ రెడ్డితో దానం నాగేందర్ భేటీ అవటమే అందుకు కారణం. శుక్రవారం రోజున.. హైదరాబాద్‌లోని సీఎం నివాసానికి వెళ్లి దానం నాగేందర్.. మర్యాదపూర్వకంగా కలిశారు. కాగా.. ఈ భేటీలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇంఛార్జ్ దీప్ దాస్ మున్షీ ఉండటం.. మరింత ఆసక్తికరంగా మారింది. ఇప్పటికే కాంగ్రెస్ పార్టీలోని పలువురు నేతలకు దానం నాగేందర్ కలవటం.. ఇప్పుటు స్వయంగా ఆయనే వెళ్లి సీఎం రేవంత్ రెడ్డితో భేటీ అవటం ఇప్పుడు సర్వత్రా ఆసక్తికరంగా మారింది. ఇందుకు సంబంధించిన ఫొటో సోషల్ మీడియాలో వైరల్ అవుతుండటంతో.. ఇక పార్టీ మార్పు ఖాయమన్న వార్తలు ఊపందుకున్నాయి. అయితే.. దానం నాగేందర్ రాజకీయ ప్రస్థానం కాంగ్రెస్ పార్టీ నుంచే మొదలైన విషయం తెలిసిందే. 1994, 1999, 2004 ఎన్నిలకల్లో.. ఆసిఫ్ నగర్ నియోజకవర్గం నుంచి వరుసగా మూడు సార్లు ఎమ్మెల్యేగా గెలిచారు. అయితే.. కాంగ్రెస్‌లో సీనియర్ నాయకునిగా ఉన్న దానం.. 2004లో తెలుగుదేశం పార్టీలో చేరి.. ఆ పార్టీ తరపున బరిలో దిగి గెలిచారు. మళ్లీ ఆ తర్వాత ఆ సీటుకు రాజీనామా చేసి ఉపఎన్నికల్లో ఓడిపోయాపు. ఆ తరువాత నియోజకవర్గాల విభజన కాగా.. 2009 ఎన్నికల్లో ఖైరతాబాద్ నుంచి పోటీచేసి గెలిచారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి కేబినెట్‌లో ఆరోగ్యశాఖ మంత్రిగా.. ఆ తర్వాత రోశయ్య మంత్రివర్గంలోనూ అదే శాఖ మంత్రిగా కొనసాగారు.ఇక.. తెలంగాణ ఏర్పడిన తర్వాత 2014లో జరిగిన ఎన్నికల్లోనూ ఖైరతాబాద్ నుంచి పోటీ చేసి.. ఓడిపోయారు. ఆ తర్వాత టీఆర్ఎస్‌లో చేరిపోయి.. 2018లో మళ్లీ ఖైరతాబాద్ బరిలో దిగి గెలిచారు. అయితే.. ఇప్పటికే ఓసారి టీడీపీకి వెళ్లి సొంతగూటికి చేరుకున్న దానం.. ఇప్పుడు బీఆర్ఎస్ నుంచి మరొక్కసారి సొంతగూటికి వెళ్లేందుకు సన్నాహాలు చేస్తున్నట్టు వార్తలు ప్రచారమవుతున్నాయి. మరి.. దానం ఎలాంటి నిర్ణయం తీసుకోకున్నారో చూడాలి. నిజంగానే సొంతగూటికి వెళ్తున్నారో.. లేదా అందరిలాగే నియోజకవర్గ అభివృద్ధి కోసం కలిశానని చెప్తారో చూడాలి.


# జగన్ సమక్షంలో వైసీపీలో చేరిన ముద్రగడ పద్మనాభం.



తెలంగాణ వీణ , ఏపీ బ్యూరో :

కాపు ఉద్యమ నేత ముద్రగడ పద్మనాభం సస్పెన్స్‌కు తెరదించారు. కొద్దిసేపటి క్రితం వైసీపీలో చేరారు. ఈ ఉదయం తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సమక్షంలో వైసీపీ తీర్థం పుచ్చుకున్నారు. ముద్రగడతోపాటు ఆయన తనయుడు గిరి కూడా వైసీపీ కండువా కప్పుకున్నారు.

ముద్రగడ రాజకీయ పార్టీలో చేరబోతున్నట్టు ఇటీవల ప్రచారం జరగడంతో ఆయన ఏ పార్టీలోకి వెళ్తారన్న ఊహాగానాలు మొదలయ్యాయి. జనసేన నేతలు ఆయన ఇంటికి వెళ్లి చర్చలు కూడా జరపడంతో ఆ పార్టీలో చేరడం ఖాయమని అందరూ భావించారు. అయితే అనూహ్యంగా వైసీపీలో చేరబోతున్నట్టు ముద్రగడ ఇటీవల ప్రకటించారు. మొన్ననే ఆయన పార్టీలో చేరాల్సి ఉండగా అనుకోని కారణాల వల్ల వాయిదా పడింది. ఎట్టకేలకు నేడు వైసీపీ కండువా కప్పుకుని ఆ పార్టీ నేతగా మారారు.ముద్రగడ 1978లో జనతా పార్టీలో చేరి రాజకీయాల్లో అడుగుపెట్టారు. ఆ తర్వాత ఎన్టీఆర్ టీడీపీ స్థాపించాక అందులో చేరారు. ఉమ్మడి ఏపీలో నాలుగుసార్లు ఎమ్మెల్యేగా, ఒకసారి ఎంపీగా గెలుపొందారు. 1999 ఎన్నికల్లో కాకినాడ లోక్‌సభ స్థానం నుంచి ఎన్నికయ్యారు. కాంగ్రెస్, టీడీపీ ప్రభుత్వాల్లో మంత్రిగానూ పనిచేశారు.



# ఆనంద్ కి విజయ్ దేవరకొండ బర్త్ డే విషెస్!

తెలంగాణ వీణ , హైదరాబాద్



టాలీవుడ్ లో అర్జున్ రెడ్డి చిత్రం తో యూత్ లో విపరీతమైన ఫ్యాన్స్ ఫాలోయింగ్ ను సొంతం చేసుకున్న హీరో విజయ్ దేవరకొండ. ఇంట్రెస్టింగ్ సినిమాలతో ఆడియెన్స్ ను అలరించడం లో విజయ్ ముందు వరుస లో ఉంటాడు. విజయ్ దేవరకొండ తమ్ముడైన ఆనంద్ దేవరకొండ కూడా మంచి స్క్రిప్టు లను సెలెక్ట్ చేసుకుంటూ, సినిమాలు చేస్తున్నారు. నేడు ఆనంద్ దేవరకొండ బర్త్ డే సందర్భంగా విజయ్ దేవరకొండ సోషల్ మీడియా వేదిక గా బర్త్ డే విషెస్ తెలిపారు. నేను ఫైట్ కి తీసుకొని వెళ్ళే మొదటి అబ్బాయి కి పుట్టిన రోజు శుభాకాంక్షలు. బ్రదర్ బాయ్ ఆనంద్ దేవరకొండ, ఐ లవ్ యూ మోస్ట్ అంటూ చెప్పుకొచ్చారు. అయితే ఒక ఫోటోను కూడా షేర్ చేశారు విజయ్. ఇందులో ఇద్దరూ కూడా తమ మజిల్స్ ను చూపిస్తున్నారు. ఫోటో అభిమానులని విశేషం గా ఆకట్టుకుంటుంది. విజయ్ దేవరకొండ తదుపరి ఫ్యామిలీ స్టార్ మూవీ లో కనిపించనున్నారు. పరశురామ్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ చిత్రం పై ప్రేక్షకుల్లో, అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి.

# రేవంత్ రెడ్డి పాలనపై గుత్తా సుఖేందర్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు

తెలంగాణ వీణ , హైదరాబాద్



తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనపై శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. రేవంత్ రెడ్డి పాలన బాగానే ఉందని ప్రజలు అభిప్రాయపడుతున్నారని వ్యాఖ్యానించారు. తాను ఏ పార్టీకి సంబంధం లేని రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉన్నానని, పార్టీ మారాల్సిన అవసరం తనకు ఏమాత్రం లేదని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పాలనపై ప్రజల్లో సానుకూలత ఉందని వ్యాఖ్యానించారు. అదే సమయంలో బీఆర్ఎస్ పార్టీలో క్షేత్రస్థాయిలో నిర్మాణ లోపం ఉందన్నారు.తనకు రేవంత్ రెడ్డి బంధువు అయినప్పటికీ అసెంబ్లీ సమావేశాల సందర్భంగా మాత్రమే కలిశానన్నారు. బయట ఆయనను ఎప్పుడూ కలవలేదని వివరణ ఇచ్చారు. తాను ఏ రాజకీయ పార్టీలో చేరనని స్పష్టం చేశారు. తన తనయుడు గుత్తా అమిత్‌కు కాంగ్రెస్ పార్టీలో చేరాలనే ప్రతిపాదన వచ్చిందని... కానీ ఎలాంటి చర్చలు జరగలేదన్నారు. బీఆర్ఎస్ పార్టీలోనే కొందరు నేతలు అమిత్‌కు సహకరించకపోవడంతో పోటీ చేయవద్దని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. బీఆర్ఎస్ నుంచి పోటీకి అమిత్ దూరంగా ఉన్నట్లు వెల్లడించారు.

# రేపు ఉదయం వైసీపీ లోక్ సభ, అసెంబ్లీ అభ్యర్థుల ప్రకటన...



తెలంగాణ వీణ , ఏపీ బ్యూరో :

రేపు ఉదయం వైసీపీ లోక్ సభ, అసెంబ్లీ అభ్యర్థుల ప్రకటన.ఇడుపులపాయలో ని సీఎం జగన్ తండ్రి దివంగత నేత వైఎస్ రాజశేఖరరెడ్డి సమాధి వద్ద నివాళి అనంతరం అభ్యర్థుల ప్రకటన.


GS9TV తెలుగు

తెలంగాణ వీణ

నిజం నిగ్గు తేలుద్దాం..

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

అతి కొద్ది కాలంలోనే ప్రజలకు ప్రజాప్రతినిధులకూ వారధి గా ప్రదర్శింపబడుతున్న

GS9TV కేబుల్ ఛానల్, తెలంగాణ వీణ తెలుగు దినపత్రికకు

అన్ని జిల్లాల నుండి విలేకరులు కావలెను.

ఆసక్తి గలవారు సంప్రదించండి.

సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్లు

9052522626

9052522727